TELANGANA RISING 2047

RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 11 | ఆదివారం 3 మే 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## 60 రోజుల గడువు.. ఈ చట్టం అమెరికా అధ్యక్షుడిని ఆపగలదా..

ఇరాన్‌తో యుద్ధం నేపథ్యంలో, అమెరికాకు సంబంధించిన ఒక కీలక చట్టం గురించి చర్చ మొదలైంది. అదే వార్ పవర్ చట్టం (1973). ఈ చట్టం ప్రకారం, కాంగ్రెస్ అనుమతి లేకుండా అమెరికా అధ్యక్షుడు యుద్ధాన్ని ఎక్కువ కాలం కొనసాగించలేడు. అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఈ చట్టం వాస్తవంగా ఎంతవరకు అమలవుతోంది అన్నది పెద్ద ప్రశ్నగా మారింది వియత్నాం యుద్ధం తర్వాత అమెరికాలో ఏర్పడిన అసంతృప్తి కారణంగా 1973లో ఈ చట్టాన్ని తీసుకొచ్చారు.

2



## 200 సీట్లలో గెలుస్తాం.. విజయ్ టీవీకే ధీమా

ఎగ్జిట్ పోల్ ఫలితాలతో ఉత్సాహంగా ఉన్న విజయ్ తమిళగ వెట్రి కళగం (౧ఎఖ) పార్టీ తమిళనాడులో కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై ధీమా వ్యక్తం చేసింది. 2026 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు చారిత్రకం కానున్నట్టు తెలిపింది. టీవీకే ఎగ్జిక్యూటివ్ చీఫ్ కోఆర్డినేటర్ కేఏ సెంగోట్టియన్ శనివారంనాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తమిళనాడులో ఏ పార్టీ మెజారిటీ సాధించకపోవడం అనే పరిస్థితి ఉండదని, టీవీకే 180 నుంచి 200 సీట్లు గెలుస్తుందని చెప్పారు. ఎన్నికల అనంతరం అన్నాడీఎంకే, ఎన్డీయేతో పొత్తుకు అవకాశం లేదని స్పష్టం చేశారు.

2



## కేసీఆర్ కుటుంబాన్ని కాపాడుతోంది ఆ ఇద్దరే: ఎంపీ అర్వింద్

కాంగ్రెస్ నేతలకు ఎంపీ ధర్మపురి అర్వింద్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. దేశవ్యాప్తంగా గ్యాస్ ధరలు పెరగడానికి కారణం తెలియక రాహుల్‌గాంధీ పిల్ల చేష్టలు చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో ఎంపీ మాట్లాడుతూ.. చెప్పులు, దుస్తులు సరిగా వేసుకోవడానికి రాని వ్యక్తి దేశంలో ప్రధాన విపక్ష పార్టీ లీడర్ అనుకోవడానికి సిగ్గుగా ఉందన్నారు.

వార్త 2లో

# కిందస్థాయి సిబ్బందితో ఫ్రెండ్లీగా ఉండండి..

- ప్రయాణికులతో సత్సంబంధాలు కలిగి ఉండాలి
- కొన్ని డిపోలు నష్టాల్లో ఎందుకు నడుస్తున్నాయో సమీక్షించుకోవాలి
- సిబ్బంది గొడవలు పెట్టుకోవడం సరికాదు
- ప్రతి రెండో మంగళవారం అన్ని డిపోల్లో గ్రీవెన్స్
- ఆర్టీసీ అధికారులతో పొన్నం ప్రభాకర్

2 లో..



ఆర్టీసీ ఉన్నతాధికారులతో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం నిర్వహించారు. నిన్న(శుక్రవారం) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఆర్టీసీ కార్మిక సంఘాల నేతలకు జరిగిన సమావేశంలో కార్మిక సంఘాలు లేవనెత్తిన అంశాలపై అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. కిందిస్థాయి సిబ్బంది, ప్రయాణికుల విషయంలో ఆర్టీసీ అధికారులు సానుకూలంగా ఉండాలని సూచించారు. సిబ్బందిని వేధింపులకు గురిచేయకుండా ప్రేమతో, సానుకూల దృక్పథంతో పనులు చేయించాలని డివిజన్ స్థాయి అధికారులకు సూచించారు.ఆర్టీసీ అధికారులు కింది స్థాయి డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పట్ల దురుసుగా కాకుండా ఫ్రెండ్లీగా స్నేహపూర్వకంగా పనులు చేయించుకోవాలని మంత్రి అన్నారు.

## రుణమాఫీ చారాణ చేసి.. బారాణ ఎగ్గొట్టింది..



రైతన్నల సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం రుణమాఫీ చారాణ చేసి.. బారాణ ఎగ్గొట్టిందని ఎద్దేవా చేశారు. ఈరోజు (శనివారం) కుకునూర్‌పల్లి మండల కేంద్రంలోని బీరప్ప ఆలయ వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో హరీశ్‌రావు, బీఆర్ఎస్ నేత వంటేరు ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. హరీశ్‌రావు సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో పలువురు చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ ఆశీస్సులతో సిద్దిపేట జిల్లాలో ఎక్కడలేని విధంగా బీరప్ప దేవాలయాన్ని అనాడు కేసీఆర్ చాలా చక్కగా నిర్మించారని తెలిపారు.

వార్త 2లో

## తండ్రిని విమర్శించడం కవితకు తగదు: దానం నాగేందర్

బీఆర్ఎస్ నేతలు కావాలనే రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ( తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలకు అత్యుత్సాహం ఎక్కువైందని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ చేసిన వారే ఇప్పుడు ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వానికి ఆర్థికభారం ఉన్నా ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని చెప్పుకొచ్చారు. రైతులకు ఈ ప్రభుత్వం రైతు భరోసా ఇస్తోందని.. గతంలో ఇవ్వకపోవడం కంటే ఇప్పుడు ఆలస్యంగానైనా ఇవ్వడం మంచిదే కదా అని చెప్పారు.



వార్త 2లో



## కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిపై పరువు నష్టం దావా

కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డికి నాంపల్లి ప్రజాప్రతినిధుల ప్రత్యేక కోర్టు పరువు నష్టం దావా నోటీసులు జారీ చేసింది. ఈ విషయాన్ని హైకోర్టు న్యాయవాది సుమంత్ వెల్లడించారు. శనివారం మీడియాతో న్యాయవాది మాట్లాడుతూ.. కేసు వివరాలను తెలియజేశారు.

2

## కెటిఆర్, హరీష్ రావుకు ఆదాయం తప్ప ప్రజా సమస్యలు పట్టవా?: అద్దంకి

చాలా అంశాల్లో బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు తొందర పడుతున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ఆరోపించారు. ప్రతిపక్షంలో కూడా హరీష్ రావుకు ఆదాయం కావాలని అన్నారు. ఈ సందర్భంగా అద్దంకి దయాకర్ మీడియాతో మాట్లాడుతూ.. ఒక అంశాన్ని హరీష్ రావు తెరపైకి తీసుకొస్తారని, దానికి సంబంధించిన వారిని బ్లాక్ మెయిల్ చేసి డబ్బులు దండుకుంటారని విమర్శించారు.

2



## హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : వివేకానంద

ప్రజా పాలన పేరుతో కాంగ్రెస్ మోసం చేసిందని బిఆర్ఎస్ మాజీ ఎమ్ఎల్ఏ కెపి వివేకానంద ఆరోపించారు. ప్రజా సమస్య లపై ప్రభుత్వానికి పట్టింపులేదని అన్నారు. హామీలు అమలు చేయడంలో ఫెయిల్ అయిందని విమర్శించారు.

2





2

## ఐపీఎల్ వేళ యువత ఆ తప్పు చేయవద్దు: డీసీపీ అరవింద్ బాబు..

# 'బుద్ధవనం' ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

ప్రపంచ ప్రఖ్యాత బౌద్ధ వారసత్వ క్షేత్రం నాగార్జున సాగర్‌లోని 'బుద్ధవనం' ఆధ్యాత్మిక శోభను










సంతరించుకుంది. బుద్ధ పూర్ణిమ పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక వేడుకల్లో పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గారు, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ గారు, పర్యాటక అభివృద్ధి సంస్థ (౧+ుణజ) చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి,గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుద్ధుడి పాదాల వద్ద ప్రార్థనలు చేశారు. అనంతరం వందన సమర్పణతో పుష్పాంజలి ఘటించారు. మహాస్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో బౌద్ధ సంప్రదాయబద్ధంగా ప్రార్థనలు నిర్వహించి ధ్యానం చేశారు. ఈ సందర్భంగా బౌద్ధమత ప్రాశస్త్యాన్ని చాటిచెప్పేలా నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రాంగణమంతా దీపాలతో అలంకరించడంతో బుద్ధవనం దేదీప్యమానంగా వెలిగిపోయింది. ఈ వేడుకల్లో సాంస్కృతిక శాఖ స్పెషల్ సీఎస్ వాణిప్రసాద్, టీజీటీడీసీ ఎండీ గౌతమి, డైరెక్టర్ ఆఫ్ టూరిజం లక్ష్మణ్ రంజిత్ నాయక్, బుద్ధవనం స్పెషల్ ఆఫీసర్ మల్లెపల్లి లక్ష్మయ్య, ఇతర అధికారులు, బౌద్ధ భిక్షువులు పాల్గొన్నారు.

# పే రివిజన్ కమిషన్ నివేదికను తక్షణమే అందించాలి





పే రివిజన్ కమిషన్ (గా=జ) నివేదికను తక్షణమే అందించాలని అధికారుల కమిటీని ఆదేశించామని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు వెల్లడించారు. నివేదిక ఆధారంగా పీఆర్సీపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. వచ్చే వంద రోజుల్లో ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం ? 6 వేల కోట్లు చెల్లించనున్నట్టు తెలిపారు. నిధుల ఖర్చు ప్రాధాన్యతలను నిర్ణయించాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాలపై ఉందని అన్నారు. తెలంగాణ ఉద్యోగ సంఘాల సంయుక్త కార్యాచరణ కమిటీ (జీూజ), తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ నాయకులు ముఖ్యమంత్రి గారితో సమావేశమయ్యారు. ఇందులో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారితో పాటు ఎంపీలు వేం నరేందర్ రెడ్డి గారు, చామల కిరణ్ కుమార్ రెడ్డి గారితో పాటు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాలుగు కీలకమైన అంశాలపై ముఖ్యమంత్రి గారు ఉద్యోగ సంఘాలకు స్పష్టతనిచ్చారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. వంద రోజుల్లో పదవీ విరమణ చేసిన ఉద్యోగుల బెనిఫిట్స్ కోసం ? 6 వేల కోట్లు చెల్లించడంతో పాటు పీఆర్సీపై నివేదిక అందగానే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. గుర్తింపు పొందిన ఉద్యోగ సంఘాలు ప్రతి రెండు నెలలకు ఒకసారి సమావేశమై సమస్యలపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని, ఇది స్నేహపూర్వకమైన ప్రభుత్వమని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానిదని ముఖ్యమంత్రి గారు



చెప్పారు. ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ప్రస్తావించిన డిమాండ్లపై ముఖ్యమంత్రి గారు స్పందిస్తూ, జూన్ 1 లోగా ఆరోగ్య భద్రత కార్డులను అందిస్తామని చెప్పారు. ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రకటించినా ఉద్యోగులు భుజాన వేసుకుని పనిచేస్తున్నారని వారికి అభినందనలు తెలిపారు. ఉద్యోగుల సహకారంతోనే ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయగలుగుతున్నాం. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగుల కోసమే మొదటి నిర్ణయం తీసుకున్నాం. ఉద్యోగులకు ప్రతీ నెలా మొదటి తారీఖున వేతనాలు అందేలా చర్యలు తీసుకున్నాం" అని తెలిపారు. ఉద్యోగ సంఘాలు స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించుకునేలా అవకాశం కల్పించాం. ఉద్యోగుల బదిలీల విషయంలో గందరగోళం తలెత్తకుండా ప్రణాళిక ప్రకారం నిర్వహించాం. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న టీచర్ల బదిలీలు ఎలాంటి వివాదం లేకుండా పూర్తిచేశాం. ఉద్యోగుల ఆరోగ్య భద్రత కార్డుల ప్రతిపాదనపై కూడా ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఈ రెండేళ్లలో ప్రజా ప్రభుత్వంలో 67,760 ఉద్యోగ నియామకాలు చేపట్టాం" అని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. ఈ సమావేశంలో ఉద్యోగ సంఘాల నాయకులు మారం జగదీష్ గారు, వి. లచ్చి రెడ్డి గారు, ఏలూరి శ్రీనివాస రావు గారు, జి. శ్రీనివాస్ రెడ్డి గారు, పి. దామోదర్ రెడ్డి గారు, జి. సదానందం గౌడ్ గారు, వి. రవీందర్ రెడ్డి గారు, వి. రాజశేఖర్ గారు, కె. రామకృష్ణ గారు, ఎస్. రాములు గారితో పాటు ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. సంఘాల డిమాండ్లపై స్పష్టతనిచ్చిన ముఖ్యమంత్రి గారికి ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపారు. సీఎం గారి నేతృత్వంలో చాలావరకు ఉద్యోగుల సమస్యలను ప్రజా ప్రభుత్వం పరిష్కరించిందని గుర్తుచేసుకున్నారు. ఈ నెల 5 న తలపెట్టిన నిరసన కార్యక్రమంతో పాటు అన్ని రకాల నిరసన కార్యక్రమాలను ఉపసంహరించుకున్నట్టు ఉద్యోగుల సంఘాల నేతలు ప్రకటించారు.

# దుమ్ముగూడెం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ చింతిరాల రవికుమార్.

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గంలోని దుమ్ముగూడెం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. ముందుగా దుమ్ముగూడెం మండలం బండిరేవు గ్రామంలో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ, గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన, సమగ్ర విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నదన్నారు. యంగ్ ఇండియా పథకం కింద నిర్మించనున్న ఈ రెసిడెన్షియల్ పాఠశాల ద్వారా విద్యార్థులకు విద్యతో పాటు వసతి,




పోషకాహారం, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఆధునిక తరగతి గదులు, సైన్స్ మరియు కంప్యూటర్



ల్యాబ్‌లు, గ్రంథాలయం, క్రీడా మైదానాలు, హాస్టల్ వసతులతో ఈ విద్యాసంస్థ నిర్మించబడుతుందని పేర్కొన్నారు. ఈ పాఠశాల నిర్మాణం పూర్తయిన అనంతరం స్థానికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి వచ్చి వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని తెలిపారు.










అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# ఒపెక్‌కు 'యుఎఇ' గుడ్‌బై మేలేనా!



ముడిచమురు ఉత్పత్తి చేసే 12 దేశాల కూటమి (ఒపెక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ది పెట్రోలియం ఎక్స్‌పోర్టింగ్ కంట్రీస్)లో సభ్యదేశంగా ఉత్పత్తి, సరఫరా తదితర వాణిజ్య కార్యకలాపాల్లో పాలుపంచుకుంటున్న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) ఆ కూటమినుంచి బయటపడడానికి నిర్ణయించుకున్న సంగతి తెలిసిందే. ఈ నిర్ణయం మే 1 నుంచి అమలులోకి వస్తుంది. దీనివల్ల ముడిచమురు ధరలు ప్రపంచ మార్కెట్‌లో తగ్గే అవకాశం ఉంది. అయితే దీని ప్రభావం వెంటనే కనిపించకపోవచ్చు. 1960లో ఇరాన్, ఇరాక్, కువైట్, సౌదీ అరేబియా ఈ 'ఒపెక్'ను నెలకొల్పాయి. అల్జీరియా, కాంగో, ఈక్వెటోరియల్ గినియా, గాబన్, ఇరాన్, ఇరాక్, కువైట్, లిబియా, నైజీరియా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, వెనిజులా తదితర దేశాలు ఇందులో సభ్యత్వం కలిగి ఉన్నాయి ఈ దేశాలతోపాటు రష్యా వంటి ఇతర చమురు ఉత్పత్తి దేశాలు కలిస్తే దానిని 'ఒపెక్ ం' అని పిలుస్తారు. ప్రపంచ మార్కెట్‌లో చమురు వాణిజ్యం 50 శాతం ఈ ఒపెక్ నియంత్రణలోనే ఉంటోంది. చమురు మార్కెట్‌లో ధరల స్థిరీకరణను కాపాడడం, సభ్యదేశాలకు స్థిరమైన ఆదాయం అందించడం ఈ ఒపెక్ లక్ష్యం. ఒపెక్ కూటమిలో ఉంటున్నందున యుఎఇ చమురు ఉత్పత్తిపైన, సరఫరాపైన పరిమితులు భరించవలసి వస్తోంది. పశ్చిమాసియాలో యుద్ధ బీభత్సం, ఇరాన్ దాడులతో తీవ్ర కష్టనష్టాలను ఎదుర్కోవలసి రావడం, యుఎఇని అల్లకల్లోలం చేస్తోంది. అందుకని ఒపెక్ కూటమి ఉక్కు పంజరంనుంచి బయటపడితేనే కానీ తమకు మేలు జరగదని వైదొలగడానికే నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు బయటకు రావడంవల్ల స్వేచ్ఛగా తమకు నచ్చినంత ఎక్కువగా చమురును ఉత్పత్తి చేసి సరఫరా చేసే అవకాశం కలుగుతుంది. రోజుకు ఐదు మిలియన్ బ్యారెళ్ల చమురును ఉత్పత్తి చేసే సామర్థ్యం యుఎఇకి ఉన్నప్పటికీ ప్రస్తుతం 3.4 మిలియన్ బ్యారెళ్ల కన్నా ఎక్కువ ఉత్పత్తి చేయడానికి ఒపెక్ అవకాశం ఇవ్వడం లేదు. మరిన్ని కనుగొనండి జిల్లా వార్తలు వీడియో వార్తలు లైవ్ అప్‌డేట్స్ ˜ూశ్రీంశీ =ఝుఎ – ఆర్థిక వైఫల్యాలనుంచి పాఠాలు నేర్వాలి ఇది న్యాయం కాదని యుఎఇ ఆందోళనతో ఉంటోంది. ఇక రాజకీయంగా చూస్తే ఇరాన్ తన పొరుగు దేశాలను ముఖ్యంగా యుఎఇ చమురు మౌలిక వనరులే లక్ష్యంగా తరచుగా దాడులు సాగిస్తున్నా సభ్యదేశాలు కానీ, జిసిసి దేశాలు కానీ ప్రతిఘటించకపోవడం యుఎఇలో అసంతృప్తి కలిగిస్తోంది. ఇరాన్‌కు చెందిన ఆర్థిక సంస్థలపై ఆంక్షలు విధిస్తూ, ఇరాన్ అనుబంధ సంస్థల ఖాతాలను యుఎఇ స్తంభింప చేస్తోంది. ఈ పరిస్థితులవల్ల గల్ఫ్‌దేశాల మధ్య చీలిక తలెత్తింది. ఒకవైపు ఇరాన్‌తో సౌదీ అరేబియా ఖతార్ సయోధ్యగా ఉంటుండగా, ఇరాన్‌ను వ్యూహాత్మక ముప్పుగా యుఎఇ భావిస్తూ అమెరికా, ఇజ్రాయెల్ దేశాలతో చేతులు కలుపుతోంది. తరచుగా ఇరాన్ దాడులవల్ల గత రెండు నెలల్లో యుఎఇ విపరీతంగా నష్టపోయింది. ఈ నష్టాలను పూడ్చుకోవడానికి భారీ స్థాయిలో చమురును ఉత్పత్తి, సరఫరా చేయడమే తరుణోపాయంగా యుఎఇ భావిస్తోంది. ఒపెక్సం లో సభ్యదేశాల తీరు కూడా అస్తవ్యస్తంగా ఉంటోంది. సభ్యదేశాల తరఫున సౌదీ అరేబియా భారీగా ఉత్పత్తి కోతలను భరిస్తున్నప్పటికీ, మిగిలిన దేశాలు 'ఫ్రీ రైడింగ్' (అధిక ఆదాయం కోసం నిబంధనలు పాటించకపోవడం) చేస్తుండడంతో ఒపెక్సం కూటమిలో చీలికలు వస్తున్నాయి. ఒపెక్స్ సభ్యదేశాలు తమ ఉత్పత్తి కోటాలను పాటించకపోవడం వల్ల చమురు ధరలను నియంత్రించే సామర్థం ఈ మధ్యకాలంలో తగ్గుతోంది. 2024 25 మధ్యకాలంలో ఈ పరిస్థితి మరింత తీవ్రంగా కనిపించింది. అలాగే ఒపెక్సం కూటమిలోని సభ్యదేశాలైన అమెరికా, బ్రెజిల్, గయానా వంటి దేశాల్లో చమురు ఉత్పత్తిని పెంచడంతో ప్రపంచ మార్కెట్‌లో సరఫరా పెరిగి, డిమాండ్ కన్నా ఎక్కువగా నిల్వలు పేరుకుపోతున్నాయి. ఈ పరిస్థితులన్నిటినీ అధ్యయనం చేసి యుఎఇ ఒపెక్‌నుంచి బయటపడితేనే తమ మనుగడ బాగుంటుందన్న నిర్ణయం తీసుకుంది. ఒపెక్‌లో సభ్యులుగా ఉన్న దేశాల్లో మరికొన్ని యుఎఇ విధంగానే బయటపడాలని యోచిస్తున్నాయి. ఇవన్నీ జరిగితే చమురు ఉత్పత్తి బాగా పెరిగి, ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు డిమాండ్ బాగా తగ్గి ధరలు బ్యారెల్‌కు 50 డాలర్ల నుంచి 60 డాలర్ల వరకు తగ్గుతాయని అంచనా. ముడి చమురు వినియోగంలో 85 శాతం దిగుమతులపై ఆధారపడుతున్న భారత్‌కు యుఎఇ వల్ల ప్రయోజనం కలుగుతుందని ఆశాభావం వ్యక్తమవుతోంది. భారత్‌కు ముడి చమురు ప్రధాన సరఫరాదారుల్లో యుఎఇ ఒకటి. చమురు అధికశాతం సాధించుకోవడానికి యుఎఇ తో భారత్ సుదీర్ఘకాల ఒప్పందం చేసుకునే అవకాశం కనిపిస్తోంది. యుఎఇ కూడా హర్మూజ్ జలసంధి అవసరం లేకుండా తన పైపులైన్ ద్వారానే ముడి చమురును సరఫరా చేయాలనే ఆలోచనలో ఉంది. అయితే ప్రస్తుతం హర్మూజ్ జలసంధి దిగ్బంధనం తొలగితేనే కానీ సరైన మార్గం లభించదు. అమెరికా ఇరాన్ దేశాల మధ్య శాంతి ఒప్పందం కుదిరి పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం తొలగిపోతేకానీ చమురు ఉత్పత్తి, విక్రయాలు సరిగ్గా సాగవు. ఒప్పందం కుదిరిన తరువాత ఇరాన్ చమురును స్వేచ్ఛగా అమ్ముకోనిస్తే దిగుమతిదారులకు ఊరట లభిస్తుంది. చమురు ధరలు తగ్గుతాయి. ఇరాన్ ప్రతిపాదనలను అమెరికా అంగీకరించడం లేదు. ఇరాన్‌పై సైనిక చర్యకు మళ్లీ పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు రష్యా హెచ్చరించింది.

## మార్కెట్లోకి న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్

### ఆవిష్కరించిన రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ మంత్రి రాంప్రసాద్ రెడ్డి

అనంతపురం : అనంతపురం ఆర్ ఎఫ్ రోడ్ లోని శివ సాయి హెూండా షోరూంలో ఇటీవల హెూండా సంస్థ రూపొందించిన న్యూ హార్నెట్ 125, షైన్ 100 డిఎక్స్ సరికొత్త ద్విచక్ర మోడల్స్ ను రాష్ట్ర రవాణా, యూత్ అండ్ స్పోర్ట్స్ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %‌ా% యువతకు నచ్చే విధంగా హెూండా సంస్థ వాహనాలను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా శివ సాయి హెూండా సంస్థ 21 సంవత్సరాలుగా సుదీర్ఘమైన సేవలు అందించి ప్రజల ఆదరణ పొందడం అభినందనీయమన్నారు. ఈ నేపథ్యంలో 21 వ వార్షికోత్సవం సందర్భంగా తీసిన లక్కీ డ్రా లో సత్య సాయి జిల్లా చెన్నే కొత్తపల్లికి చెందిన వంశీకృష్ణకు లక్కీ డ్రాలో లభించిన ఆపిల్ మొబైల్ ను మంత్రి చేతుల మీదుగా అందించారు. ఈ నేపథ్యంలో శివ సాయి హౌండా అధినేత మల్లికార్జున



మాట్లాడుతూ వాహనదారులకు శివ సాయి హెూండా రెండు దశాబ్దాలుగా సేవలందించి ఆదరణ పొందామని చెప్పారు. భవిష్యత్తులోనూ నాణ్యమైన నమ్మకమైన సేవలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ వీర్రాజు, సిటీ యూనియన్ బ్యాంకు మేనేజర్ రాజేష్ శివ సాయి హెూండా సేల్స్ మేనేజర్ శేషాద్రి, సర్వీస్ మేనేజర్ షఫీ, టాటా గోల్డ్ ఇన్చార్జ్ రావు, శివ సాయి హెూండా అకౌంటెంట్ రాజు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఖర్చులతో సతమతం

## అయోమయంలో 58 శాతం కుటుంబాలు

### వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్

న్యూఢిల్లీ :

పెరిగిన ధరలు, ఖర్చులతో దేశంలోని సగంపైగా కుటుంబాలు సతమతం అవుతోన్నాయి. ఖర్చులను ఎలా అధిగమించాలో అర్థం కావడం లేదని 58 శాతం కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేశాయని వాల్డ్‌పానెల్ బై నుమెరేటర్ రిపోర్ట్‌లో తెలిపింది. వినియోగదారులు ట్రెండ్స్‌ను పరిశోధించే ఈ గ్లోబల్ రీసెర్చ్ సంస్థ 6,000పైగా కుటుంబాల అభిప్రాయాలతో.. ఖర్చా 3.0 అనే అధ్యయనం చేసింది. ఆ వివరాలు.. 2025 మార్చితో ముగిసిన త్రైమాసికంలో భారతీయుల కుటుంబాల సగటు వ్యయాలు 14 శాతం పెరిగి రూ.56,135కు చేరింది. ఇది ఆదాయం కంటే ఎక్కువని వెల్లడించింది. 2022లో సగటు త్రైమాసిక ఖర్చులు సుమారు రూ.42,000గా ఉన్నాయి.

గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలు, తక్కువ ఆదాయాలు గల వర్గాలు ఖర్చులలో ఏకంగా 18 శాతం పెరుగుదల చోటు చేసుకుంది. అదే విధంగా నగరాల్లోని ఉన్నత ఆదాయ కుటుంబాల్లో కూడా త్రైమాసిక ఖర్చులలో 15 శాతం పెరుగుదల నమోదయ్యింది. భారతీయ కుటుంబాల్లో గత మూడేళ్లలో ఆర్థిక ఒత్తిడి విపరీతంగా పెరిగింది. వినియోగదారులు అవసరమైన ఖర్చులను, రుణ బాధ్యతలను సమతుల్యం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు. "ఖర్చులు పెరుగుతున్న నగర, గ్రామీణ ప్రాంతాల్లో చాలా కుటుంబాలు అవసరమైన వస్తువులు, పొదుపు, రుణ చెల్లింపులకు ప్రాధాన్యత ఇస్తున్నాయి. వినియోగదారులు తమ ఎంపికలలో మరింత జాగ్రత్తగా ఉంటున్నారు. బ్రాండ్‌లకు ఇది ఒక కీలక సమయం. వారు వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా సరసమైన, అవసరమైన, బాధ్యతాయుతమైన విలువను అందించే విధంగా తమ వ్యూహాలను రూపొందించాలి." అని వరల్డ్‌ప్యానల్ బై న్యూమరేటర్ సౌత్ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ కె రామకృష్ణన్ అన్నారు. దేశంలోని 58 శాతం కంటే ఎక్కువ గృహాలు ఖర్చులను నిర్వహించడంలో ఇబ్బంది పడుతున్నాయని తమ రిపోర్ట్‌లో తేలిందన్నారు. ఇది గత సంవత్సరం 38 శాతంతో పోల్చితే చాలా ఎక్కువన్నారు. కేవలం 17 శాతం కుటుంబాలు మాత్రమే సౌకర్యవంతంగా జీవిస్తున్నాయన్నారు. మిగిలినవారు ఏదో విధంగా ఖర్చులను నిర్వహిస్తున్నాయన్నారు. బడ్జెట్‌లు కుంచించుకుపోతుండటంతో భారతీయ వినియోగదారులు తమ ఖర్చులను ప్రాథమిక అవసరాలపై కేంద్రీకరిస్తున్నారన్నారు. సుమారు 80 శాతం మంది అవసరమైన కిరాణా సామాగ్రిని మాత్రమే కొంటున్నట్లు తెలిపారు. చాలా మంది చౌకైన బ్రాండ్‌లకు మారుతున్నారు. ఆకస్మిక కొనుగోళ్లను తగ్గిస్తున్నారన్నారు.



అన్వేషణనేత్రం
RNI.No. TELTEL/2010/32434
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# పేపర్‌పై 18 శాతం జిఎస్‌టి అనుచితం

### కాగితం విలాస వస్తువు కాదు

### తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ ఆందోళన

బిజినెస్ బ్యూరో : కేంద్ర ప్రభుత్వం కాగితంపై 18 శాతం వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వేసిందని.. ఇది అనుచితమని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్ విజయవార్జీ అన్నారు. పేపర్ విలాస వస్తువు కాదని.. ఇది అత్యవసర వస్తువని ప్రభుత్వం గుర్తించాలని సూచించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు, ప్రచురణకర్తలు, ప్రింటర్లు, ప్యాకేజింగ్ పరిశ్రమ సహా సమాజంలో ఎంతో మంది ప్రతిరోజూ ఉపయోగించే ఒక అత్యవసర వస్తువు కాగితం అన్నారు. దీనిపై ఇటీవల జిఎస్‌టిని 18 శాతానికి పెంచడం వల్ల విద్య, సంబంధిత పరిశ్రమలపై అధిక భారం పడుతుందన్నారు. కాగితం కేజీ రూ.70, జిఎస్‌టి ఐదు శాతం కలిపితే రూ.73.50 అవుతుందన్నారు. అదే 18 శాతం జిఎస్‌టి అయితే రూ.82.60 అవుతుందన్నారు. కిలోపై అదనంగా 12 శాతం భారం పడనుందన్నారు. నూతన జిఎస్‌టితో నోటుబుక్స్, పాఠ్య పుస్తకాలు, పరీక్ష పత్రాలు, ప్యాకేజింగ్, రోజువారీ ఉత్పత్తులపై అనేక రెట్లు పెరుగుతుందని చెప్పారు. దేశంలో కాగితం పరిశ్రమ అడవులను నరకడం లేదన్నారు. సొంతంగా చెట్లను సాగు చేస్తుందన్నారు. కాగితంపై జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించాలని డిమాండ్ చేశారు.



అన్వేషనేత్రం

# పవర్లూమ్ కార్మికులకు పొదుపు పథకం కొనసాగించాలి.

## తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు గంజి రాజేష్..



**నల్లగొండ,అన్వేషనేత్రం,ఏప్రిల్ 2 :**

శనివారం నల్గొండ పట్టణంలోని పద్మా నగర్ ఫంక్షన్ హాల్ లో చేనేత మరియు జౌళి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఒక కార్యక్రమానికి వచ్చిన అసిస్టెంట్ డైరెక్టర్ కి కార్మికులతో కలిసి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా గంజి రాజేష్ మాట్లాడుతూ పవర్లూమ్ కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ (పొదుపు పథకం) గత సంవత్సరం మే నెలలో పూర్తయిన పథకానికి డబ్బులు చెల్లించి పునరుద్ధరించకుండా నిలిపివేయడం జరిగిందని అన్నారు జూన్ 2025లో తిరిగి జియో ట్యాగ్ నెంబరు వేసి పేర్ల లిస్టులు తయారు చేసినప్పటికీ బ్యాంకులలో ఖాతాలు ప్రారంభించకుండా కాలయాపన చేయడం జరుగుతుందని దీనితో కార్మికులు పొదుపు చేసుకునే పరిస్థితి లేక ఆర్థిక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు వెంటనే జియో ట్యాగ్ నెంబర్ ప్రకారం పొదుపు పథకాన్ని పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు పవర్లూమ్ కార్మికులలో 50 సంవత్సరాలు దాటిన వారికి ఎలాంటి గుర్తింపు కార్డు లేదని చేనేత పెన్షన్ ఇవ్వడం లేదు కాబట్టి జియో ట్యాగ్ నెంబర్ ఆధారంగా 50 సంవత్సరాలు నిండిన పవర్లూమ్ కార్మికుల కు పెన్షన్ కి అర్హత కలిగించి వెంటనే పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పవర్లూమ్ కార్మికుల తల్లిదండ్రులు చేనేత సహకార సంఘాలలో సభ్యులుగా ఉన్నారు వార్లలో కొంతమంది మరణించడం జరిగింది మరణించిన సభ్యుల వారసులని సభ్యులుగా చేర్చుకొని ఓటుహక్కు కల్పించాలని విజ్ఞప్తి చేశారు పవర్లూమ్ కార్మికులలో ఇల్లు లేని వాళ్ళు ఎంతోమంది ఉన్నారు వారికి ఇండ్లు మరియు ఇండ్ల స్థలాలు ఇప్పించి సొంత ఇంటి కల నెరవేర్చాలని కోరుతున్నాం. చాలామంది కిరాయి ఇండ్లలో ఉంటూ చనిపోయిన వారికి కర్మకాండలు చేసుకోవడానికి చాలా ఇబ్బంది గురి కావడం జరుగుతుంది. పద్మనగర్ లో కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసి అందులో కర్మకాండలు చేసుకోవడానికి 15 రోజులపాటు ఉండడానికి అన్ని మౌలిక వసతులు కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో పున్న రమేష్,సంఘం సత్య నారాయణ, గంజి రాజేందర్, చెరుకు రవి, తడక సైదులు, సంగిశెట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు మంత్రి పొంగులేటి శంకుస్థాపన



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి భద్రాచలం, మే 2 (అన్వేషనేత్రం)**

భద్రాచలం దుమ్ముగూడెం మండలంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి శనివారం ఘనంగా శంకుస్థాపన నిర్వహించారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఆవిష్కరించారు. అనంతరం స్కూల్ నిర్మాణ నమూనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి వారిని ఉన్నత స్థాయికి చేర్చడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ద్వారా విద్యార్థులకు అత్యాధునిక వసతులతో కూడిన విద్య అందుబాటులోకి వస్తుందని, ఇది వారి భవిష్యత్తు నిర్మాణానికి బలమైన పునాది అవుతుందని అన్నారు. ఈ స్కూల్ ఏర్పాటుతో దుమ్ముగూడెం మండలంతో పాటు పరిసర ఏజెన్సీ గ్రామాల విద్యార్థులకు నాణ్యమైన విద్యా అవకాశాలు మరింత చేరువ కానున్నాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, మీడియా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# - విషయం: న్యూస్‌ల్యాబ్ ఫార్మా కంపెనీ యాజమాన్యంపై చర్యలు - బాధిత కుటుంబానికి రూ.1.5 కోట్ల పరిహారం ఇప్పించిన ఎమ్మెల్యే వేముల వీరేశం గారు

– స్థలం: చిట్యాల మండలం, పిట్టంపల్లి

చిట్యాల మండలం పిట్టంపల్లిలోని న్యూస్‌ల్యాబ్ ఫార్మా కంపెనీలో నిన్న ప్రమాదవశాత్తు రియాక్టర్ పేలి చిన్నకాపర్తికి చెందిన బాలకృష్ణ అనే వ్యక్తి మృతి చెందారు. ఈ ఫార్మా కంపెనీలు స్థానిక అధికారులను, ప్రజాప్రతినిధులను లెక్కచేయడం లేదు. ఉద్యోగాలకు స్థానికులను రిఫర్ చేసినా పట్టించుకోవడం లేదు. ఏదైనా ప్రమాదం జరిగితే నష్టపోయేది మన బిడ్డలే. యాజమాన్యం మాత్రం ఎక్కడో ఉండి బేరసారాలు ఆడుతుంది. ఇలాంటి నిర్లక్ష్య వైఖరితో వ్యవహరించిన న్యూస్‌ల్యాబ్ కంపెనీ యాజమాన్యంపై స్థానిక ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ఉక్కుపాదం మోపారు. చనిపోయిన బాధితుడికి రూ.10 లక్షలకు మించి ఇవ్వనన్న యాజమాన్యాన్ని పట్టుబట్టి, ఎవరి ఫోన్లకు లొంగకుండా, బాధిత కుటుంబానికి రూ.1.5 కోట్ల పరిహారం ఇప్పించారు. ఎమ్మెల్యే గారి చొరవ నిజంగా హర్షణీయం.



# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 మాదకద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహణ

### మత్తుకు దూరం--ఆరోగ్యకర జీవనశైలి యువత విజయ రహస్యం..జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్.

### డ్రగ్స్ ప్రభావం--ఆరోగ్యం, కుటుంబం,సమాజానికి తీవ్ర ముప్పు..జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్.

**నల్లగొండ,అన్వేషనేత్రం,మే 2:**







ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా, మాదకద్రవ్యాల దుర్వినియోగం నివారణపై అవగాహన కల్పించేందుకు పోలీస్ శాఖ మరియు ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ విభాగం ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్ వద్ద అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం,సమాజానికి తీవ్ర హానిని కలిగిస్తుందని తెలిపారు. ముఖ్యంగా యువత చెడు స్నేహితుల ప్రభావం,ఆసక్తి లేదా ఒత్తిడి కారణంగా డ్రగ్స్ వైపు మళ్లడం ప్రమాదకరమని హెచ్చరించారు. డ్రగ్స్ వినియోగం వల్ల మెదడు,గుండె,కాలేయం వంటి ముఖ్య అవయవాలు దెబ్బతింటాయని,మానసికంగా ఆందోళన,డిప్రెషన్ వంటి సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. అలాగే చదువుపై దృష్టి కోల్పోవడం, కుటుంబ సమస్యలు,ఆర్థిక ఇబ్బందులు,నేరాలకు దారితీసే పరిస్థితులు ఏర్పడవచ్చని తెలిపారు. ఎవరైనా డ్రగ్స్ ఆఫర్ చేసినప్పుడు స్పష్టంగా "కాదు" అని చెప్పాలని, చెడు స్నేహితులను దూరంగా ఉంచుకోవాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినప్పుడు వెంటనే 100, 1908 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు. డ్రగ్స్ వినియోగం చట్టపరంగా నేరమని,దీనిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే చెడు అలవాట్లు, వ్యసనాలను దూరంగా ఉంచుకోవాలని సూచించారు. యువత క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగాలని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకుంటేనే విజయాన్ని సాధించగలరని తెలిపారు. సమాజ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. అనంతరం డ్రగ్స్ వినియోగం పై వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్ , నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి ,టూ టౌన్ సిఐ రాఘవరావు , వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి , ట్రాఫిక్ సిఐ మహాలక్ష్మయ్య , ఉమెన్,చైల్డ్ సేఫ్టీ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు భద్రాచలం పర్యటనలో ఆత్మీయ స్వాగతం. ఘన సత్కారం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,భద్రాచలం, మే 2 (అన్వేషనేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పర్యటనకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, అలాగే మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. భద్రాచలం పట్టణంలోని బి.పి.యల్ (ఐటీసీ) క్రాస్ రోడ్ వద్ద మంత్రికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయంగా అభినందనలు తెలిపారు. అనంతరం భద్రాచలం ప్రాంత అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పినపాక నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై మంత్రి తో స్వల్పంగా చర్చించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతోందని పేర్కొన్నట్లు సమాచారం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పినపాక నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం అవుతున్నాయని అన్నారు. నియోజకవర్గ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మంత్రి కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అక్కడ కొంతసేపు సందడి వాతావరణం నెలకొంది. అనంతరం మంత్రికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సాదరంగా వీడ్కోలు పలికారు.



# చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమ పథకాలు అందాలి

### అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు మే 02 (అన్వేషనేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా శనివారం మణుగూరు పట్టణంలోని డివి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల అన్ని శాఖల అధికారులు, విభాగాధిపతులు, ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది ఈ సమావేశానికి హాజరై ప్రభుత్వ లక్ష్యాల సాధనపై చర్చించారు. సమావేశంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి, గ్రామాల వారీగా అమలవుతున్న సంక్షేమ పథకాల స్థితిగతులు, పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు మరియు వినతులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమ పథకాలు అందాలి అన్నారు. ముఖ్యంగా రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, గృహలక్ష్మి, మహాలక్ష్మి వంటి పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనీ, పనుల్లో ఆలస్యం లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని, గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పరిపాలనలో పారదర్శకత ఉండాలని పేర్కొన్నారు. ప్రజా పాలన అంటే ప్రజల వద్దకే పరిపాలన చేరడం అని పేర్కొంటూ, 99 రోజుల ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కట్టుబడి పనిచేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధికారులు, నియోజకవర్గ మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, నియోజకవర్గ అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వానికి కళ్లు, చెవులు విప్‌లే అని ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు అన్నారు. శనివారం వీజ=స=ణలో శాసనసభ, శాసనమండలి విప్‌లతో ముఖ్యమంత్రి గారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా..సీఎం గారు మాట్లాడుతూ :–ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంతో పాటు సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని. విప్‌లు నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని .సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు స్థానిక జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని . ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని . సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరిస్తుందన్న నమ్మకం ప్రజలకు కల్పించాలని . ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడానికి ప్రసార మాధ్యమాలను ఉపయోగించుకోవాలని . ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు సమస్యలను ఎప్పటికప్పుడు తన దృష్టికి తీసుకురావాలని .ప్రభుత్వ విప్‌లతో సమన్వయం చేసుకునేందుకు, ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు వారంలో ఒక రోజు విప్‌లకు అందుబాటులో ఉంటానని సీఎం తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ ఎంపీ వేం నరేందర్ రెడ్డి గారు, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గారు, విప్‌లు వేముల వీరేశం గారు , ఆది శ్రీనివాస్గారు , బీర్ల ఐలయ్యగారు , యెన్నం శ్రీనివాస్ రెడ్డిగారు, విజయరమణరావుగారు , రామచంద్రు నాయక్ గారు , అద్దంకి దయాకర్ గారు , బల్మూర్ వెంకట్ గారు పాల్గొన్నారు.

## వన్ టీ షర్ట్ ఆవిష్కరణ



సొసైయటీ ఫర్ తెలంగాణ ప్రోమో రన్ టీ షర్ట్స్ మరియు లోగో లను ఈ రోజు అవంతిక తెలంగాణ ప్రోమో రన్ స్పాన్సర్ అయినటువంటి ఆరోగ్య హాస్పిటల్ లో ఆవిష్కరించటం జరిగినది ఈ యొక్క కార్యక్రమములో ప్రోమో రన్ స్పాన్సర్ అయినటువంటి ఆరోగ్య హాస్పిటల్ ఎండీ అయినటువంటి ఐతీ రమేష్ గారు ఐఎమ్ఏ అధ్యక్షులు మరియు ఆరోగ్య హాస్పిటల్ ఛైర్మెన్ లాలు గారు మరియు సొసైయటీ రన్ ఫర్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మగ్గరి శ్రీనివాస్ గారు మెంబెర్ సంకోజు రాఘవ గారు వాకర్స్ శ్రీశ్రీఅసోసియేషన్ అధ్యక్షులు శ్రీ బండారు ప్రసాద్ గారు ఐఎమ్ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐతీ పుల్లా రావు గారు పాల్గొన్నారు.



తుంగతుర్తి నియోజకవర్గం
ఈరోజు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రం లో ఐ=
ఫంక్షన్ హాల్ జరిగిన 99 రోజుల ప్రజా పాలన –ప్రగతి ప్రణాళిక నియోజకవర్గ స్థాయి
అధికారుల అవేర్ నెస్ సమావేశమునకు ముఖ్య అతిధులుగా వెచ్చేసిన
అధికారులను ఉదేశించి ఎమ్మెల్యే
గారు మాట్లాడుతూ నియోజకవర్గ
ప్రజలకు ఇబ్బందులు ఏమి ఉన్నవి
రైతులకు ఉన్న సమస్యలు
తెలుసుకొని నా దృష్టి కీ తెస్తే
వారి సమస్యల పరిష్కారం కోసం
కావలిసిన నిధులు వెంటనే సమకూర్చి ఎమ్మెల్యే గా నేను చేసేవి నేను చేస్త సీఎం గారితో
మాట్లాడి క్యాబినేట్ మంత్రులతో కూడ చరించించి పర్షికారం చేద్దాం
అధికారులు నిబద్దతో పని చేయాలని ఎమ్మెల్యే గారు సూచించారు
తుంగతుర్తి శాసనసభ్యులు
గౌరవ శ్రీ మందుల సామేలు గారు

## దళిత రత్న అవార్డు గ్రహీత అంబటి తులసి



**అన్వేషనేత్రం/వేములపల్లి మే 2:**

మండల కేంద్రానికి చెందిన అంబటి తులసి కి దళిత రత్న అవార్డు వరించింది. గురువారం హైదరాబాదులోని రవీంద్ర భారతి లో జరిగిన బాబు జగ్జీవన్ రావ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ మాదిగ దండోరా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన దళితరత్న అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు బాబాసాహెబ్ అంబేద్కర్ ఉత్సవాల కమిటీ వైస్ చైర్మన్ మేతరి రోజా రాణి మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ లతో కలిసి ఈ అవార్డును అందించారు ఈ సందర్భంగా అవార్డు గ్రహీత తులసి మాట్లాడుతూ దళితులందరూ విద్య ద్వారా ముందుకెళ్లాలని ఆర్థిక రంగాలలో అభివృద్ధి సాధించి సమాజంలో ఒక దిక్సూచిగా నిలవాలని అన్నారు. దళిత రత్న అవార్డు దారుల ఎంపికలొ ఆమె సేవలను గుర్తించి దళిత రత్న అవార్డు ఇవ్వడం ఆనందంగా ఉందని ఆమె అన్నారు. మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నీట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ...ఎస్పీ రోహిత్ రాజు

### పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో ఉంటుంది

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి కొత్తగూడెం మే 2 (అన్వేషనేత్రం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆదివారం జరిగబోయే నీట్–2026 ప్రవేశ సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా పరిధిలోని మొత్తం 03 పరీక్షా కేంద్రాల్లో మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, పరీక్ష సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని ఎస్పీ తెలిపారు. సింగరేణి ఉమెన్స్ కళాశాల(కొత్తగూడెం), రామచంద్ర డిగ్రీ కళాశాల (లక్ష్మీదేవిపల్లి), సోషల్ వెల్ఫేర్ బాలికల జూనియర్ కళాశాల ఆపోజిట్ కలెక్టరేట్ లలోని పరీక్షా కేంద్రాల్లో జరగబోయే ఈ పరీక్షకు జిల్లా నుండి 1048 అభ్యర్థులు హాజరు కానున్నట్లు వెల్లడించారు. 1. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు. 2. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం. 3. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది 03-05-26 ఉదయం 06:00 గంటల నుండి సాయంత్రం 06:00 గంటల వరకు మూసివేయాలని ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని ఈ సందర్భంగా హెచ్చరించారు.



# చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమ పథకాలు అందాలి

## అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి మణుగూరు మే 02 (అన్వేషనేత్రం):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం భాగంగా శనివారం మణుగూరు పట్టణంలోని డివి గ్రాండ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల అన్ని శాఖల అధికారులు, విభాగాధిపతులు, ప్రజాప్రతినిధులు మరియు సిబ్బంది ఈ సమావేశానికి హాజరై ప్రభుత్వ లక్ష్యాల సాధనపై చర్చించారు. సమావేశంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టిన అభివృద్ధి



పనుల పురోగతి, గ్రామాల వారీగా అమలవుతున్న సంక్షేమ పథకాల స్థితిగతులు, పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రజల నుంచి అందిన ఫిర్యాదులు మరియు వినతులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. చివరి లబ్ధిదారుడి వరకు సంక్షేమ పథకాలు అందాలి అన్నారు. ముఖ్యంగా రైతు భరోసా, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, గృహలక్ష్మి, మహాలక్ష్మి వంటి పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనీ, పనుల్లో ఆలస్యం లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని, గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు పరిపాలనలో పారదర్శకత ఉండాలని పేర్కొన్నారు. ప్రజా పాలన అంటే ప్రజల వద్దకే పరిపాలన చేరడం అని పేర్కొంటూ, 99 రోజుల ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కట్టుబడి పనిచేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధికారులు, నియోజకవర్గ మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు, నియోజకవర్గ అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడంలో అధికారుల కృషి .. జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్

**సూర్యాపేట జిల్లా న్యూస్ మే: 02 (అన్వేషనేత్రం):**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లాడమే లక్ష్యంగా అధికారులు కృషి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. శనివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కోదాడ నియోజకవర్గ స్థాయి సమావేశం కోదాడలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన లో గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు శానిటేషన్, త్రాగు నీరు, విద్యా, వైద్యం లపై అధిక ప్రాధాన్యత కల్పిస్తుందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలతో వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రణాళికలు చేశామన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో అమలు అవుతున్నాయా లేదా అని అధికారులు మానిటరింగ్ చేస్తూ అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి ఏ విధంగా పరిష్కారం చేయాలనేది కార్యచరణ తో ముందుకు వెళ్లాలని సూచించారు. అభివృద్ధికి సంబంధించిన ఫైల్స్ పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని ఆదేశించారు.. గ్రామాల అభివృద్ధి కొరకు గ్రామ సభలు నిర్వహించి ప్రజల నుండి వినతులు స్వీకరించాలని తెలిపారు. పిహెచ్సి లను బలోపేతం చేసే క్వాలిఫైడ్ డాక్టర్లు, సిబ్బందితో గ్రామాలలో వైద్య సేవలను అందిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కోదాడ ఏరియా హాస్పిటల్ అప్ గ్రేడ్ చేయడం జరిగిందని, ప్రస్తుతం పనులు



పురోగతిలో ఉన్నాయన్నారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని, రోడ్డు ప్రమాదంలో కుటుంబ పెద్ద మరణిస్తే కుటుంబం రోడ్డున పడుతోందని. ఖచ్చితంగా ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, డైట్ చార్జీల పెంపు, ఇందిరమ్మ ఇళ్లు, రూ.500 గ్యాస్ సిలిండర్, ఇందిరా మహిళా శక్తి వడ్డీరహిత రుణాలు, రేషన్‌లో సన్నబియ్యం, రైతు భరోసా, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలు అమలులో ఉన్నాయని పేర్కొన్నారు. పోలీస్, రమణా శాఖ ద్వారా అరైవ్ ... అలైవ్ కార్యక్రమం నిర్వహించి రోడ్డు భద్రతపై కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. క్రైమ్ కంటే రహదారి ప్రమాదంలో చాలామంది మరణిస్తున్నారని ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. రానున్న రోజుల్లో జరగనున్న రైతు వారం, సంక్షేమ వారోత్సవాలు, చైల్డ్ సేఫ్టీ, నో డ్రగ్స్, వ్యవసాయం, యువజన సర్వీసులు, విద్య, మహిళలు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు ఉన్నాయని విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. క్షేత్రస్థాయి వరకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, అభివృద్ధి కోసం ఇన్నోవేషన్ ఐడియాలు అమలు చేయాలని తెలిపారు. అనంతరం పదవ తరగతి ఉత్తీర్ణత లో కోదాడ నియోజకవర్గంలో అత్యధిక మార్కులు సాధించిన మండలం వారి విద్యార్థులకు మార్కుల ఫోటోతో కూడిన మెమొంటోలు అందజేశారు. తదుపరి అంగన్వాడి, వైద్యశాఖ, వ్యవసాయ శాఖ స్టాల్స్ ను పరిశీలించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, వైస్ చైర్మన్ మల్లీశ్వరి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ, డీఎఫ్ ఓ సతీష్, ఆర్డీవో సూర్యనారాయణ ఎస్సీ డీడీ దయానందరాణి మున్సిపల్ కమిషనర్ రమాదేవి అడిషనల్ పిడి సురేష్, అన్ని శాఖల జిల్లా ధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, కౌన్సిలర్లు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో కొత్త పథకాలు అమలు..

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి


**నల్లగొండ, అన్వేషనేత్రం, మే 2:**

ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కలో భాగంగా శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన నల్గొండ నియోజకవర్గస్థాయి ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఇప్పటివరకు గ్రామ, మండల స్థాయిలో కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు మహిళలకు ఉచిత సౌకర్యం, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, ఐదు వందల రూపాయలకు ఎల్పిజి గ్యాస్, వంటి ఆరు గ్యారెంటీలను ఇచ్చి అమలు చేస్తున్నదని, అంతేకాక ఇవ్వని వాగ్దానాలు, దేశంలో ఎక్కడా లేనివిధంగా పూర్వ ప్రాథమిక విద్య నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రభుత్వపరంగా మధ్యాహ్న భోజనం అందించనుందని తెలిపారు. ఉదయం రాగి జావ, మధ్యాహ్నం భోజనం ,సాయంత్రం సమయంలో అల్పాహారం కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏదైనా ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేయనుందని తెలిపారు. ఇది తెలంగాణలో విప్లవాత్మకమైన పథకం అని అన్నారు. ఈ పథకం కింద సంవత్సరంలో ఒక్క వేయి నాలుగు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేయనుందని తెలిపారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉచిత విద్యుత్తు, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలు అమలు చేయడం జరిగిందని, తిరిగి తమ ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఉచిత బస్సు పథకం కింద రెండు కోట్ల ఎనభై ఆరు లక్షలు మంది మహిళలు బస్సులలో తిరగడం జరిగిందని, ఉచిత విద్యుత్ కింద ఐదు వేల కోట్ల రూపాయలను ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు. నల్గొండ పట్టణంలో రామగిరి టెంపుల్ నుండి దేవరకొండ రోడ్డు వరకు పది హేను కోట్ల రూపాయలతో రోడ్డును అభివృద్ధి చేస్తున్నామని, జాబ్ మేళా ద్వారా ఐదువేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాల అవకాశాలు కల్పించి అపాయింట్మెంట్ ఆర్డర్లు కూడా ఇస్తున్నట్లు చెప్పారు. న్యాక్ కేంద్రం ద్వారా టైలరింగ్, మెకానిక్ ఇతర ట్రేడులలో శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని, ఇంకా మరిన్ని కోర్సు ప్రవేశపెడతామని తెలిపారు. మహిళలకు ఆసక్తి ఉన్నవారందరికీ ప్రత్యేకించి మిషన్ నేర్చుకున్న వారందరికీ కుట్టు మిషన్లు ఇస్తామని చెప్పారు. నల్గొండ నియోజకవర్గంలో ఏడు వందల నలభై మంది ఇందిరమ్మ ఇండ్లు పొందిన లబ్ధిదారులు ఇంకా ఇండ్లు మొదలు పెట్టలేదని, ఈ నెలాఖరు నాటికి చేపట్టిన ఇంద్రమైండ్లన్నీ పూర్తి కావాలని ,ఎవరైనా ఇండ్లు నిర్మించుకునేందుకు ఇష్టం లేనట్లయితే తక్షణమే రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని, అలాంటి జాబితాను సోమవారం నాటికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అలాంటి వారి స్థానంలో కొత్త లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం జరుగుతుందని, జూన్ నుండి మరో విడత ఇందిరమ్మ ఇండ్లు పొందేందుకు అనుమతి వస్తుందని, అందువల్ల మే చివరినాటికి నిర్మాణం చేపట్టిన ఇండ్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇండ్లను నిర్మించడం జరుగుతున్నదని తెలిపారు. ధాన్యం కొనుగోలులో భాగంగా రైతుల చెల్లింపులకు ఎలాంటి ఇబ్బంది లేదని, ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు పంపించేందుకు చర్యలు తీసుకోవాలని, అవసరమైతే ప్రతి గ్రామం లో ట్రాక్టర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలతో దగ్గరగా ఉండేందుకు ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని చెప్పారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ నియోజకవర్గస్థాయి ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చేపట్టే కార్యక్రమాలను చదివి వినిపించారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా కల్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. డిప్యూటీ మేయర్ అష్రాఫ్ అలీ , రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మున్సిపల్ కమిషనర్ శరత్చంద్ర పవార్ తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయారు.



# వేసవిలోనూ నిరంతర విద్యుత్ సరఫరా

.డిమాండ్‌కు అనుగుణంగా సమగ్ర ప్రణాళిక.




.అవసరమైతే పవర్ ఎక్స్ఛేంజీల నుంచి కొనుగోలు.
కీలక సేవలకు అంతరాయం లేకుండా చర్యలు.
.సమన్వయంతో విద్యుత్ సరఫరా, నిరంతర పర్యవేక్షణ..
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్








ఈరోజు భవాని కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌లో జరుగుతున్న ల్యాంప్ లైటింగ్ మరియు ఓత్ టేకింగ్ సెరిమనీ ఒక సాధారణ కార్యక్రమం కాదు... ఇది ఒక సేవా ప్రమాణం ప్రారంభం. ఈ దీపం వెలిగించడం అనేది కేవలం వెలుగు కాదు... ఇది జ్ఞానం, సేవ, కరుణ మరియు నిబద్ధతకు ప్రతీక. నర్సింగ్ అనేది ఒక ఉద్యోగం మాత్రమే కాదు... ఇది ఒక మహోన్నత సేవా వృత్తి. రోగి బాధను అర్థం చేసుకుని, అతనికి ధైర్యం చెప్పి, ఆరోగ్యాన్ని తిరిగి అందించడంలో నర్సుల పాత్ర అమూల్యం. భవాని గ్రూప్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ మాతకాల చలపతిరావు మాట్లాడుతూ......సేవ చేయడం అనేది దైవసేవతో సమానం. ఈ భావంతో మీరు ముందుకు సాగితే... మీరు చేసే ప్రతి పని పవిత్రమవుతుంది. ఉత్తమమైన స్టాఫ్ ఉంది క్రమబద్ధమైన సెమిస్టర్ ఫలితాలు వస్తున్నాయి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతో డిసిప్లిన్ ఢ మెయింటెనెన్స్ బాగా ఉంది భవాని నర్సింగ్ కాలేజ్‌కు అనుబంధంగా ఉన్న హెల్త్‌పై హాస్పిటల్ ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవం అందించడం ప్రత్యేకత. మీరు చదివేది కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా... ప్రత్యక్ష వైద్య సేవల్లో పాల్గొనే అవకాశం కూడా పొందుతున్నారు. ఆధునిక ల్యాబ్‌లు నూతన టెక్నాలజీతో ట్రైనింగ్ ప్లేస్‌మెంట్ అవకాశాలు పెంపు అంతర్జాతీయ స్థాయి అవకాశాల కోసం మార్గదర్శకం ఈ కార్యక్రమంలో హాస్పిటల్ స్టాఫ్, విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆకస్మికంగా తనిఖీ



నకిరేకల్ మండలం నియోజకవర్గం

నకిరేకల్ మండలం నోముల మరియు చందుపట్ల గ్రామాల్లో ౹ాజూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, నోముల చందుపట్ల కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశామని, ఈ కేంద్రం నుండి ఇప్పటికే పెద్ద మొత్తంలో ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. లారీల ద్వారా మిల్లర్లకు ధాన్యం తరలింపులో కొంత ఆలస్యం జరుగుతున్నప్పటికీ, కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు మరియు సివిల్ సప్లయ్స్ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు ఈ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వారికి చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి రోజు నకిరేకల్ మండలంలో సుమారు 40 లారీల ద్వారా ధాన్యం తరలింపు జరుగుతోందని వెల్లడించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సంబంధిత అధికారులకు లేదా తనకు నేరుగా తెలియ జేయాలని వెంటనే సమస్యను పరిష్కారం చేస్తానని ధాన్యం విషయంలో డబ్బులఆందోళన పడొద్దని ప్రజలకు ఎమ్మెల్యే గారు సూచించారు





# "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక"







నకిరేకల్ నియోజకవర్గం

నకిరేకల్‌లోని నారాయణ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ జుజూ ప్రేమ్ కరణ్ రెడ్డి గారు, నకిరేకల్ మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత – శ్రీనివాస్ గారు, చిట్యాల మున్సిపాలిటీ చైర్మన్ పందిరి గీత – రమేష్ గారు, మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల – మాధవ్ రెడ్డి గారు, నియోజకవర్గ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ :- మన ప్రభుత్వం ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామ సభలు, మండల సభలు, నియోజకవర్గ స్థాయి సభలు నిర్వహిస్తోంది. గత ప్రభుత్వ పదేండ్ల పరిపాలించి భారీగా అప్పులు చేసింది , అభివృద్ధి మాత్రం శూన్యం. తెలంగాణ ప్రజల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలిచేలా "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని మన ముఖ్యమంత్రి గారు రూపొందించారు. అధికారులు మరియు ప్రజాప్రతినిధులు సమన్వయంతో, నిబద్ధతతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం. మన ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది...!! జూన్ నెల నుండి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించే కార్యక్రమాన్ని మన ప్రభుత్వం చేపట్టనుంది. ప్రభుత్వ ఉద్యోగులకు రూ. 1 కోటి వరకు ప్రమాద బీమా సదుపాయం కల్పించిన ఘనత మన ప్రభుత్వానిది. అలాగే నిరుపేదలకు సైతం ప్రమాదవశాత్తు ఇంటి పెద్ద చనిపోతే ఆ కుటుంబం వీధిన పడకూడదని భావించి, ముఖ్యమంత్రి గారు రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నారు. ఇంత లోతైన ఆలోచన గతంలో ఎవరూ చేయలేదు. ఈరోజు ప్రభుత్వం నుండి నియోజకవర్గ కేంద్రంకు గానీ, మండల కేంద్రాలకు గానీ, గ్రామాలకు గానీ ఏదైనా ప్రాజెక్టు తేవాలంటే ఆయా చోట్ల ప్రభుత్వ భూములు ఉండాలి. అవి లేకుంటే కష్టం అవుతుంది కాబట్టి ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రభుత్వ స్థలాలను కాపాడాలి. త్వరలో అర్హులకు కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నాం అని చెప్పారు ఇంకా చాలా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతుంది కాబట్టి అధికారులు ప్రజా ప్రతి నిధులు చిత్త శుద్ధితో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వాటి అమలుకు కృషి చేయాలనీ ప్రతీ ఒక్కరిని కోరుకుంటున్నానని అన్నారు...!!







దేవరకద్ర నియోజకవర్గం : అడ్డాకుల మండలం రామచంద్రపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే శ్రీ జి. మధుసూదన్ రెడ్డి (+వీ=) గారు. అనంతరం మూసాపేట్ మండలం పోల్కంపల్లి గ్రామంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి యాదయ్య గారి తల్లి గారి దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని, నివాళు లర్పించిన ఎమ్మెల్యే జియంఆర్ గారు.
కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా
దేవరకద్ర నియోజకవర్గం



గాంధీభవన్, హైదరాబాద్ :-

మల్కాజిగిరి పార్లమెంట్ సంఘటన్ సృజన్ అభియాన్ ఇంచార్జ్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ గారి అధ్యక్షతన మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సంఘటన్ సృజన్ అభియాన్ సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో



కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్‌లు, నియోజకవర్గ సంఘటన సృజన్ అభియాన్ ఇంచార్జ్ లతో కలిసి పాల్గొన్న యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి గారు. ఈ సందర్భంగా శివచరణ్ రెడ్డి గారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ నియమావళి ప్రకారం పార్టీలో మూడు సంవత్సరాలకు పైగా అనుభవం ఉన్న వారికే డివిజన్ కమిటీలలో అవకాశం



కల్పించాలని, ఇలా చేయడం వల్ల కాంగ్రెస్ పార్టీకి సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న నాయకులకు, కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అలాగే, పార్టీ నియమావళికి వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకుని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఇంచార్జ్ గారిని కోరారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట

# కోహ్లీ వల్లే ఈ వికెట్ల జాతర

### అర్‌సీబీ బౌలర్ భువనేశ్వర్ కుమార్

ఐపీఎల్ లో రాయల్ ఛాలెంజర్స్ తన విజయాల పరంపరను కొనసాగిస్తోంది. సోమవారం రాత్రి ఢిల్లీలో ఢిల్లీ కేపిటల్స్ తో జరిగిన మ్యాచ్‌లో తొమ్మిది వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఢిల్లీ స్కోర్ ను అలవోకగా అందుకుంది. 81 బంతులు మిగిలి ఉండగానే దీన్ని ఛేదించింది. ఇది ఐపీఎల్ చరిత్రలోనే రెండో అతిపెద్ద విజయం. ఇప్పటివరకు ఆడిన ఎనిమిది మ్యాచ్ లల్లో ఆరింట్లో నెగ్గింది ఆర్సీబీ. మొత్తం 12 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఈ మ్యాచ్ లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ కేపిటల్స్ 16.3 ఓవర్లలో 75 పరుగులకు ఆలౌటైంది. ఇంపాక్ట్ ప్లేయర్ అభిషేక్ పోరెల్ ఒక్కడే టాప్ స్కోరర్. 33 బంతుల్లో 3 ఫోర్లతో 30 పరుగులు చేశాడు. అర్‌సీబీ బౌలర్లలో భువనేశ్వర్ కుమార్ (3/5), జోష్ హేజిల్‌వుడ్ (4/12) ఢిల్లీ క్యాపిటల్స్ పతనాన్ని శాసించారు. కృనాల్ పాండ్యా, సుయాష్ శర్మ, రసిక్‌ధర్ సలామ్ ఒక్కో వికెట్ పడగొట్టారు. అనంతరం ఆర్‌సీబీ 6.3 ఓవర్లలో వికెట్ నష్టానికి 77 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. విరాట్ కోహ్లీ (15 బంతుల్లో ఫోర్, 2 సిక్సలతో 23 నాటౌట్), దేవదత్ పడిక్కల్ (13 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్సలతో 34 నాటౌట్) అజేయంగా నిలిచారు. జాకబ్ బెథెల్ 11 బంతుల్లో ఫోర్, రెండు సిక్సలతో 20 పరుగులు చేశాడు. తన బౌలింగ్ పట్ల భువనేశ్వర్ కుమార్ సంతృప్తిని వ్యక్తం చేశాడు. జట్టులో విరాట్ కోహ్లీ అనుభవం, అతను ఇచ్చిన విలువైన సూచనలు తనకు పనికొచ్చాయని చెప్పాడు. కోహ్లీ కేప్టెన్ గా లేకపోయినా అతని సలహాలు జట్టు ప్లానింగ్ లో గణనీయమైన మార్పును తీసుకొస్తున్నాయని తెలిపాడు. కోహ్లీ వంటి అనుభవజ్ఞుడి ఉనికి జట్టు వాతావరణం, మైదానంలో కీలక నిర్ణయాలపై సానుకూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నాడు. విరాట్ కోహ్లీతో కమ్యూనికేషన్ చాలా ముఖ్యమని, బ్యాటింగ్‌లో గానీ, బౌలింగ్ లో గానీ అతని సలహాలు ఎంతో సహాయపడతాయని, అంత అనుభవం ఉన్న ఓ ప్లేయర్ జట్టులో ఉండటం ఓ గొప్ప అసెట్ భువి వివరించాడు. తన దృక్పథంలో కూడా మార్పును తీసుకొచ్చిన వ్యక్తిగా కోహ్లీని అభివర్ణించాడు భువనేశ్వర్ కుమార్. వ్యక్తిగత ప్రదర్శనల గురించి తాను పెద్దగా ఆలోచించనని, అందరూ సమష్టిగా ఆడితేనే జట్టు గెలుస్తుందని చెప్పాడు.

## బంతులు

# ఖచ్చితత్వంతో వేయాలి


### అప్పుడే వైభవ్ ని అడ్డుకోవచ్చు

### మిడిల్, ఆఫ్ స్టంప్ మీదుగా సంధించాలి

### టీమిండియా మాజీ క్రికెటర్ చేతేశ్వర్ పుజారా

ఐపీఎల్ లో నేడు మరో హైవెలాసిటీ మ్యాచ్ జరుగనుంది. ఈ సాయంత్రం చండీగఢ్ లో పంజాబ్ కింగ్స్ తో తలపడబోతోంది రాజస్థాన్ రాయల్స్. ఇప్పటివరకు ఓటమి ఎరుగని జట్టుగా ఉంటూ వస్తోన్న పీబీకేఎస్ ను వాళ్ల సొంత గడ్డపై రాజస్థాన్ రాయల్స్ ఎలా అడ్డుకుంటుందనేది ఈ రాత్రికి తేలిపోతుంది. పాయింట్ల పట్టిలో అగ్రస్థానంలో ఉన్న జట్లు ఇవి. పంజాబ్ టాప్ లో ఉండగా.. రాజస్థాన్ నాలుగో పొజిషన్ లో కొనసాగుతోంది. రాజస్థాన్ రాయల్స్ లో వైభవ్ సూర్యవంశీపైనే అందరి దృష్టి నిలిచిందనడంలో సందేహాలు అక్కర్లేదు. మొన్నటికి మొన్న సన్ రైజర్స్ హైదరాబాద్ పై సెంచరీ ఊది అవతలపడేశాడీ 15 సంవత్సరాల కుర్రాడు. అతన్ని అడ్డుకోవడంపైనే ఆ జట్టు భారీ స్కోర్ ఆధారపడి ఉంది. దీనికోసం పంజాబ్ కింగ్స్ ప్రత్యేకంగా వల పన్నడం ఖాయం. బౌలర్లు వేసే బంతులు ఖచ్చితత్వంతో కూడుకుని ఉండటం, సరైన్ లైన్ అండ్ లెంగ్త్ తో పడితేనే దాని ఫలితం ఉంటుంది. ఈ పరిస్థితుల మధ్య టీమిండియా మాజీ క్రికెటర్ చేతేశ్వర్ పుజారా తెరమీదికి వచ్చాడు. పంజాబ్ కింగ్స్ బౌలర్లకు కొన్ని సూచనలు చేశాడు. వైభవ్ సూర్యవంశీని త్వరగా అవుట్ చేసే విషయంలో ప్రత్యేకించి సీమర్ అర్షదీప్ సింగ్ కు చిట్కాలు ఇచ్చాడు. వైభవ్ సూర్యవంశికి బౌలింగ్ చేసేటప్పుడు మిడిల్, ఆఫ్ స్టంప్ మీదుగా బంతిని సంధించాలని చెప్పాడు. స్టార్ స్పోర్ట్స్ 'గేమ్ ప్లాన్' లో పుజారా మాట్లాడాడు. అర్షదీప్ బ్యాక్ ఆఫ్ లెంగ్త్ బౌలింగ్‌పై దృష్టి పెట్టాలని, స్లో బాల్స్, యార్కర్లను కూడా ప్రభావవంతంగా ఉపయోగించాలని సూచించాడు. "అర్షదీప్ లెఫ్ట్ ఆర్మ్ సీమర్ అయినందున వైభవ్ కోసం స్టంప్‌ల మీదుగా బౌలింగ్ వేయాలని, బంతి అతని నుండి బయటికి వెళ్ళేలా మిడిల్, ఆఫ్ స్టంప్ లపై పిచ్ అయ్యేలా లైన్ అండ్ లెంగ్త్ తో డెలివరీలు ఉండాలని చెప్పాడు. వైభవ్‌కు బౌలింగ్ చేసినప్పుడు మొహిసిన్ కొంత సక్సెస్ అయ్యాడని గుర్తు చేశాడు పుజారా. అర్షదీప్ కూడా అలాంటి టెక్నిక్ నే ఫాలో అయితే వైభవ్ సూర్యవంశీ దూకుడును అడ్డుకోవచ్చని సూచించాడు. అవసరమైతే ఓవర్ మిడిల్ లో యార్కర్లు కూడా వేయాల్సి రావొచ్చని, ప్రారంభంలో, మొదటి నాలుగు లేదా అయిదు బంతులను మాత్రం మిడిల్ అండ్ ఆఫ్ స్టంప్‌పై బ్యాక్ ఆఫ్ లెంగ్త్‌ను అర్ష్ దీప్ సింగ్ నిలకడగా వేయాలని పుజారా వివరించాడు. అర్షదీప్ సింగ్, మార్కో జెన్‌సెన్, జేవియర్ బార్ట్‌లెట్‌ను కూడా వైభవ్ ఎదుర్కోవాల్సి ఉంటుందని చెప్పాడు.






RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సినిమా
CINEMA



# ది ప్యారడైజ్ నుంచి మరో పాట విడుదలకు రెడీ

'ది ప్యారడైజ్' చిత్రంతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు నాని. ఆయన నటిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్నారు. సుధాకర్ చెరుకూరి నిర్మాత. కయాదు లోహర్ కథానాయిక. మోహన్‌బాబు, రాఘవ్ జుయల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి బయటకొచ్చిన ఆయా షేర్. పాటకి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఇందులోని రెండో గీతాన్ని విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది.



# చీన్ టపాక్ డుం డుం ..సినిమా టైటిల్

చీన్ టపాక్ డుం డుం' అనే వినూత్నమైన టైటిల్‌తో ఓ కొత్త తెలుగు సినిమా ప్రారంభమైంది. 'శుభం' సినిమా, 'కుమారి శ్రీమతి' వంటి వెబ్ సిరీస్‌ల ద్వారా గుర్తింపు తెచ్చుకున్న గవిరెడ్డి శ్రీనివాస్ ఈ చిత్రంలో హీరోగా నటిస్తున్నారు. పూర్తి స్థాయి కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమా ప్రేక్షకులకు వినోదాన్ని పంచేలా ఉండనుందని చిత్ర బృందం చెబుతోంది. ఈ సినిమా ప్రారంభ కార్యక్రమం ఘనంగా జరిగింది. పలువురు సినీ ప్రముఖులు హాజరై యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ముహూర్తపు షాట్‌కు నటి సమంత క్లాప్ కొట్టగా, దర్శకుడు గోపిచంద్ మలినేని తొలి షాట్‌ను డైరెక్ట్ చేశారు. మల్లిడి వశిష్ట కెమెరా ఆన్ చేయగా, నందిని రెడ్డి, బీవీఎస్ రవి, గౌతమి కలిసి స్క్రిప్ట్‌ను అందించి చిత్రాన్ని ప్రారంభించారు. ఈ చిత్రాన్ని శ్రీను నాగులపల్లి 'విలేజ్ టాకీస్' బ్యానర్‌పై నిర్మిస్తున్నారు. ఇది ఆయనకు నిర్మాతగా తొలి సినిమా కావడం విశేషం. సినిమాకు వై.ఎన్ లోహిత్ దర్శకత్వం వహిస్తున్నారు. హీరోయిన్‌గా బ్రిగిడా సాగా నటిస్తుండగా, దువ్వాడ మాధురి ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు. టెక్నికల్ టీమ్ విషయానికి వస్తే, ఆర్ట్ డైరెక్టర్‌గా ఏ.ఎస్. ప్రకాష్ పనిచేస్తున్నారు. సినిమాటోగ్రఫీ బాధ్యతలను సెంథిల్ కుమార్ నిర్వహిస్తున్నారు. సంగీతాన్ని పీఆర్ మ్యూజిక్ అందిస్తుండగా, పాటలను తిరుపతి జావానా రాస్తున్నారు. కథ, స్క్రీన్‌ప్లేలను దివ్య తేజస్వి, విక్రమ్ కుమార్ కె, నాగ్ ట్రైల్‌బ్లేజర్, ఏకలవ్య కలిసి సిద్ధం చేశారు. ఇప్పటికే నర్సీపట్నం, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో షూటింగ్ వేగంగా కొనసాగుతోంది. ఆగస్టు నెలలో సినిమాను విడుదల చేయాలని చిత్ర బృందం లక్ష్యంగా పెట్టుకుంది. వినోదభరితమైన కథ,




## మరోమారు

# సుకుమార్-రామ్ చరణ్ కాంబో

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ప్రస్తుతం దర్శకుడు బుచ్చిబాబు సానతో కలిసి తన 16వ చిత్రం పెద్దిలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ఇప్పటికే భారీ అంచనాలు సొంతం చేసుకోగా, తదుపరి ప్రాజెక్ట్‌పై కూడా అభిమానుల్లో ఆసక్తి పెరుగుతోంది. చరణ్ కెరీర్‌లో 17వ సినిమాగా దర్శకుడు సుకుమార్‌తో ఓ భారీ పాన్ ఇండియా చిత్రం తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఈ కాంబినేషన్ అనౌన్స్ అయినప్పటి నుంచే ఇండస్ట్రీలో మంచి బజ్ క్రియేట్ అయింది. గతంలో సుకుమార్,చరణ్ కాంబినేషన్‌లో వచ్చిన 'రంగస్థలం' భారీ విజయాన్ని అందుకోవడంతో, ఈ కొత్త ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగాయి. తాజా సమాచారం ప్రకారం, 'పెద్ది' సినిమా విడుదల తర్వాత రామ్ చరణ్ ఎక్కువ గ్యాప్ తీసుకోకుండా వెంటనే తన 17వ సినిమాను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. 'పెద్ది' జూన్‌లో విడుదల కానుండగా, అదే నెలలో సుకుమార్ ప్రాజెక్ట్ షూటింగ్ ప్రారంభించే ఎ÷–లాన్‌లో ఉన్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్‌తో పాటు సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మించనున్నారు. భారీ బ్జడెట్‌తో, పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమాను రూపొందించేందుకు ఎ÷–లాన్ చేస్తున్నారు. సుకుమార్ తన ప్రత్యేకమైన కథనం, డిఫరెంట్ టేకింగ్‌తో సినిమాలను తెరకెక్కించడంలో పాపులర్ కాగా, రామ్ చరణ్ కూడా తన నటనతో ప్రేక్షకులని మరింత అలరించే దిశగా ముందుకు సాగుతున్నారు.



Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434